జాతీయ వార్తను ఈ-పేపర్‌లోనూ,
డబ్ల్యుడబ్ల్యుడబ్ల్యు.జాతీయవార్త.కామ్‌లో
కూడా వీక్షించవచ్చు.

epaper:jatheeyavaartha.com
www.jatheeyavaartha.com

జాతీయ
# వార్త
తెలుగు దిన పత్రిక

చదవండి.. చదివించండి..

జాతీయ **వార్త** తెలుగు దినపత్రిక

మా పత్రిక అభివృద్ధికి పాఠకులు, శ్రేయోభిలాషులు, మిత్రులు, అధికారులు సహకరించాలని మనవి. మీమీ మండలాల్లో ఏమైనా సమస్యలు ఉన్నాయా.. ఎవరైనా ఇబ్బందులు పెడుతున్నారా.. అయితే వాటిని మా దృష్టికి తీసుకురండి.. వాటిని జాతీయ **వార్త** తెలుగు దిన పత్రికలో ప్రచురిస్తాం. మీ సమస్యలను రాజకీయ నాయకులు, అధికారుల దృష్టికి తీసుకువెళతాం - ఎడిటర్, ఫోన్: 9963063761

epaper:jatheeyavaartha.com
www.jatheeyavaartha.com

సోమవారం | 17-11-2025 | శ్రీకాకుళం | సంపుటి: 2 సంచిక: 513 పేజీలు: 4 వెల : రూ.7

# జల సమాధి





✳ ఒకే రోజు ముగ్గురిని మింగేసిన చెరువులు ✳ ప్రాణాలు తీస్తున్న ఈత సరదా ✳ ఊబిలో చిక్కుకుని ఇద్దరు, చెరువులో మునిగి మరొకరు మృతి ✳ మూడు కుటుంబాల్లో విషాదం ✳ మృత్యు కూపాలుగా చెరువులు ✳ చెరువుల్లో ఇష్టారాజ్యంగా మట్టి తవ్వకాలు ✳ ఎక్కడికక్కడ గుంతలు ✳ ఉపాధి పనుల్లో సైతం నిర్లక్ష్యం

**సంతబొమ్మాళి/శ్రీకాకుళం, నవంబరు 16 (వార్త):** ఈత సరదా ముగ్గురి ప్రాణాలను బలిగొంది. వారి తల్లిదండ్రుల ఆశలను సమాధి చేసి కన్నీటిని మిగిల్చింది. ఒకే రోజు రెండు వేర్వేరు ఘటనల్లో ముగ్గురు మృతి చెందిన ఘటన జిల్లాలో విషాదం నింపింది. వివరాల్లోకి వెళితే.. సంతబొమ్మాళి మండలం నర్సాపురం పంచాయతీ పందిగుంట గ్రామానికి చెందిన తొమ్మిదేళ్ల పిల్లల సుధీర్, ముద్ద అవినాష్ ఆదివారం చెరువు వద్దకు గోరింటాకు కోసం మరో ఇద్దరు స్నేహితులతో కలిసి వెళ్లారు. అవినాష్, సుధీర్ బహిర్భూమి కోసం చెరువు సమీపంలోని నీటి గుంత వద్దకు వెళ్లారు. ఆ తర్వాత నీటిగుంతలో స్నానానికి దిగారు. ఆ గుంత ఊబిగా మారడంతో బయటకు రాలేక కేకలు వేశారు. దీన్ని చూసి మరో ఇద్దరు విద్యార్థులు స్థానికంగా వెళుతున్న వారిని సమాచారం అందించారు. ఆయన వచ్చి ఆ ఇద్దరి చిన్నారులను నీటిగుంత నుంచి బయటకు తీశారు. అప్పటికే వారిద్దరూ ఊబిలో మునిగి మృతి చెందారు. ఈ విషయం తెలియడంతో తల్లిదండ్రులు పిల్లల రాము, పుష్పలత, ముద్ద పాపారావు, అనురాధ కుటుంబీకులు కన్నీరుమున్నీరు. మృతి చెందిన ఇద్దరు విద్యార్థులు నాలుగో తరగతి చదువుతున్నారు. సంతబొమ్మాళి ఎస్‌ఐ వై.సింహాచలం సంఘటనా స్థలానికి చేరుకుని ప్రమాదం జరిగిన తీరుపై ఆరా తీశారు.

చెరువుల్లో ఉపాధి పనులు చేసినపుడు సరైన నిబంధనలు పాటించడం లేదు. అలాగే చెరువుల్లో ఉన్న మట్టిని కొందరు ఇష్టారాజ్యంగా తవ్వకాలు చేస్తున్నారు. యంత్రాలతో మట్టిని తవ్వేసి తరలించుకుపోతున్నారు. తవ్వే సమయంలో ఒక పద్ధతి పాడు లేకపోవడంతో ఎక్కడికక్కడ గుంతలుగా మారి ఊబిగా మారిపోతోంది. ఈ ఊబిలే చిన్నారుల పాలిట శాపంగా మారుతున్నాయి. గతంలో గ్రామస్థులు చెరువుల వద్దకు వెళ్లి స్నానాలు చేసి ఇంటికి వచ్చేవారు. ప్రస్తుతం చెరువులను చూస్తే చాలు హడలిపోతున్నారు. చెరువుల వైపు చూసేందుకే భయపడుతున్నారు. ప్రస్తుతం చెరువులు అంటేనే చేపల పెంపకానికి అన్నట్టుగా మారిపోయింది.



## చిన్నారిని కాపాడేందుకు వచ్చి..



**శ్రీకాకుళం:** శ్రీకాకుళం రూరల్ మండలం కుందువానిపేట గ్రామంలో ఓ యువకుడు.. చెరువులో మునిగిపోతున్న చిన్నారిని కాపాడబోయి మృత్యువాత పొల్పడ్డాడు. వివరాల్లోకి వెళితే.. కుందువానిపేట గ్రామానికి చెందిన పదేళ్ల సూరాడ రోషన్ ఆదివారం స్థానికంగా ఉన్న చెరువుకు స్నానానికి వెళ్లాడు. ఈత రాకపోవడంతో నీటిలో మునిగిపోయాడు. దీన్ని చూసిన గ్రామానికి చెందిన సోడిపల్లి రమేష్(23) చెరువులోకి దూకి ఆ బాలుడిని రక్షించి ఒడ్డుకు చేర్చాడు. ఏమైందోగాని రమేష్ నీటిలో మునిగిపోశాడు. స్థానికులు చూసి రమేష్‌ను బయటకు తీశారు. హుటాహుటిన రిమ్స్‌కు తరలించారు. అప్పటికే ఆయన మృతిచెందినట్టు వైద్యులు చెప్పడంతో కుటుంబీకులు కన్నీరుమున్నీరయ్యారు. రూరల్ ఎస్‌ఐ కె.రాము కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.




బైక్ షోరూమ్‌లో
## అగ్ని ప్రమాదం
✳ షార్ట్ సర్క్యూట్‌తో వ్యాపించిన మంటలు
✳ బూడిదైన బైకులు

**ఆమదాలవలస, నవంబరు 16 (వార్త):** రాగోలు వద్ద ఎలక్ట్రిక్ బైక్ షోరూంలో ఆదివారం మధ్యాహ్నం మూడు గంటలకు జరిగిన అగ్ని ప్రమాదంలో 12 బైక్‌లు కాలిబూడిదయ్యాయి. బైకులకు చార్జింగ్ పెట్టే క్రమంలో షార్ట్ సర్క్యూట్ ఏర్పడి మంటలు చెలరేగినట్టు స్థానికులు చెబుతున్నారు. షోరూం నుంచి పొగలు వస్తుండడాన్ని గమనించిన స్థానికులు షోరూం నిర్వాహకులకు సమాచారం అందించారు. వారు వచ్చి తలుపులు తెరిచేసరికి లోపల ఉన్న బైకులకు మంటలు అంటుకున్నాయి. అగ్నిమాపక కేంద్రానికి సమాచారం అందించడంతో శ్రీకాకుళం అగ్నిమాపక కేంద్ర సిబ్బంది వచ్చి మంటలను ఆర్పారు. అప్పటికే షాపులో ఉన్న 12 బైకులతో పాటు ఫర్నిచర్ ఇతర సామగ్రి కాలి బూడిదయింది.



✳ ప్రజల నుంచి వినతులు స్వీకరించిన మంత్రి అచ్చెన్న ✳ సంతృప్తి చెందేలా అర్జీలు పరిష్కారిమన్న మంత్రి ✳ మంత్రి చొరవతోనే వ్యవసాయాధికారులకు పదోన్నతులు ✳ అచ్చెన్నాయుడుకు కృతజ్ఞతలు తెలిపిన రాష్ట్ర వ్యవసాయ అధికారుల సంఘం ప్రతినిధులు





# నిమ్మాడలో.. ప్రజాదర్బార్

**కోటబొమ్మాళి, నవంబరు 16 (వార్త):** ప్రజా సమస్యల పరిష్కార వేదికలో స్వీకరించిన అర్జీలను ప్రజలు సంతృప్తి దేలా పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటున్నామని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు అన్నారు. ఈ మేరకు ఆదివారం నిమ్మాడ క్యాంప్ కార్యాలయంలో 'ప్రజాదర్బార్'లో ప్రజల నుంచి వినతులు స్వీకరించారు. వచ్చిన వినతులు పరిశీలించి సంబంధిత అధికారులకు ఫోన్‌లో మాట్లాడి పలు సూచలను జారీ చేశారు. అధికారులు సమస్యను పరిష్కరిస్తారనే నమ్మకంతో ప్రజలు వినతులు సమర్పిస్తారని, అందుకు తగ్గట్టుగానే అధికారులు చర్యలు చేపట్టాలన్నారు. ప్రజలు పదే పదే అర్జీలు సమర్పించే అవసరం లేకుండా ఆయా సమస్యలను పరిష్కరించాలని ఆదేశించారు. జిల్లాలో పలుప్రాంతాల నుంచి వచ్చిన ప్రజలు తమ సమస్యలపై వినతిపత్రాలు అందజేశారు. విజ్ఞప్తులు సాధ్యమైనంత త్వరగా పరిష్కరించి అండగా ఉంటామని మంత్రి భరోసా ఇచ్చారు. అలాగే ఇటీవల ప్రమోషన్స్ పొందిన వ్యవసాయ శాఖ అధికారులు మంత్రి అచ్చెన్నను కలిసి కృతజ్ఞతలు తెలియజేశారు. ఎనిమిదేళ్లుగా పరిష్కారానికి నోచుకోని సమస్యను పరిష్కరించడంపై హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ వ్యవసాయంలో సాంకేతికతతో సత్ఫలితాలు వస్తాయని, రైతులకు అవగాహన పెంచేలా అధికారులు చర్యలు చేపట్టాలన్నారు. అన్నివేళలా అన్నదాతలకు అందుబాటులో ఉంటూ సాగు దిగుబడులు పెంచి వ్యవసాయం లాభసాటిగా మార్చాలని మంత్రి సూచించారు. ఎనిమిదేళ్లుగా ఎటువంటి పదోన్నతులకు నోచుకోని 22 మందికి డిడిఏల నుంచి జాయింట్ డైరెక్టర్ ఆఫ్ అగ్రికల్చర్ అధికారులుగా మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు చొరవతో ప్రమోషన్స్ లభించాయని సంతోషం వ్యక్తం చేశారు. ఈ నేపథ్యంలో రాష్ట్ర వ్యవసాయ అధికారుల సంఘం ఆధ్వర్యంలో నేతలు మంత్రి అచ్చెన్నాయుడును కలిసి కృతజ్ఞతలు తెలియజేశారు. మంత్రిని కలిసిన వారిలో డి.ప్రవీణ్,శ్రీనివాస్,తదితరులు ఉన్నారు.

జాతీయ
# వార్త
తెలుగు దిన పత్రిక
శ్రీకాకుళం



# సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండాలి

**పలాస, నవంబరు 16(వార్త):** సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండాలని, బాల్య వివాహాలు నిబంధనల ప్రకారం చట్టవిరోధమని కాశిబుగ్గ ఎస్సై నరసింహ మూర్తి అన్నారు. ఆదివారం సాయంత్రం ఈదురపల్లి, గంగువాడ ప్రాంతాల్లో పోలీసులు ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ అమ్మాయి 18ఏళ్లు, అబ్బాయి 21 సంవత్సరాలకు ముందు వివాహం చేసుకోవడం నేరంని, ఎక్కడైనా బాల్య వివాహాలు జరిగితే 1098 టోల్ ఫ్రీ నంబరుకు ఫిర్యాదు చేయవచ్చునని చెప్పారు. ప్రభుత్వం బాల్య వివాహాలు అరికట్టేందుకు గ్రామాల్లో, పాఠశాలల్లో అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తోందన్నారు. బాలికలు, బాలురు తమ హక్కులను గౌరవిస్తూ, చట్టాన్ని పాటించాలని ప్రజలను కోరారు. సైబర్ నేరాలు వృద్ధి చెందుతున్న సమస్యగా ఉండగా, బాల్య వివాహాలు చట్టానికి వ్యతిరేకంగా ఉండి, దీనిని నివారించేందుకు సమగ్ర చర్యలు తీసుకుంటున్నారు. పిల్లలు, యువతుల హక్కులను కాపాడేందుకు సంబంధించిన చట్టాలు, ఫిర్యాదుల విధానం ప్రజలకు తెలిపారు.



## రోగి శస్త్రచికిత్సకి ఆర్థిక సాయం



**ఇచ్ఛాపురం, నవంబరు 16(వార్త):** పాండ్రంగి శ్రీహర్ష (లింగన్నపేట పద్మనాభం మండలం వైజాగ్)కి చెందిన కొద్ది రోజులుగా తీవ్ర అనారోగ్యంతో బాధపడుతున్నారు. ఆయనకు బ్లడ్ క్యాన్సర్ ఉందని వైద్యులు చెప్పారు. ప్రస్తుతం వైజాగ్ మెడకవర్ హాస్పిటల్లో లో ఉన్నారు. తన శస్త్రచికిత్స కోసం ఆర్థిక పరిస్థితి అంతా మాత్రమే. ఎస్ ఎం టి,అమృత హస్తం, జి ఎస్ ఫౌండేషన్ మూడు సంస్థ లు తరపున తక్షణ సహాయంగా కలిపి 22000 రూపాయలు కుటుంబానికి సభ్యులకు అందజేశారు.

## నేడు సోంపేటలో తిరువీధి మహోత్సవం

### - శ్రీ శయన సంఘం ఆధ్వర్యంలో భారీ ఏర్పాట్లు




**సోంపేట, నవంబరు 16(వార్త):** కార్తీక మాసం సందర్భంగా సోంపేట పట్టణంలో స్థానిక శ్రీశైన సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో సోమవారం సాయంత్రం దేవదేవుడైన మహా శివుని తిరువీధుల ఊరేగింపు మహోత్సవం అంగరంగ వైభవంగా నిర్వహిస్తున్నట్లు పట్టణ శ్రీశైన సంక్షేమ సంఘం అధ్యక్షుడు రెల్ల నారాయణ రావు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ తిరువీధుల కార్యక్రమం ప్రతి ఏడాది కార్తీక మాసంలో నిర్వహిస్తున్న విషయం తెలిసిందే. ఈ ఏడాది కూడా ఘనంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు చేసినట్లు నిర్వాహకులు తెలిపారు. సోమవారం సాయంత్రం నాలుగు గంటలకు పట్టణం శివారుణ శ్రీ విజయ దుర్గ ఆలయం వద్ద తిరువీధి మహోత్సవం ప్రారంభం కానుందని తెలిపారు. అక్కడి నుంచి మెయిన్ రోడ్డు మీదుగా పలు వీధుల గుండా బూ రగాం రోడ్డులో శ్రీ నింభాశిని అమ్మవారి ఆలయం వద్దకు చేరి తిరువీధులు ముగుస్తాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో భాగంగా మహిళా కళాకారులచే కోలాటం, భజన బృందాలచే సాంస్కృతిక ప్రదర్శనలు ఉంటాయని పేర్కొన్నారు. పట్టణ ప్రజలంతా ఈ కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

## శిక్షణ కోచింగ్ సెంటర్ ఆధ్వర్యంలో హైస్కూల్ స్థాయి టాలెంట్ టెస్ట్



**మందస, నవంబరు 16(వార్త):** హరిపురంలో గల శిక్షణ కోచింగ్ సెంటర్ ఆధ్వర్యంలో హైస్కూల్ స్థాయి టాలెంట్ టెస్ట్ నిర్వహించారు. విద్యార్థులకు ఇటువంటి కార్యక్రమాలు ద్వారా చైతన్యపరిచి వారికి విద్య పట్ల ఆసక్తి పెంపొందించడమే ముఖ్య ఉద్దేశ్యమని శిక్షణ కోచింగ్ సెంటర్ డైరెక్టర్స్ కొర్రాయి రమేష్, దుంపల వినయ్ తెలిపారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన స్కూల్ అసిస్టెంట్ బత్తుల మురళీమోహన్ మాట్లాడుతూ ఇటువంటి కార్యక్రమాల ద్వారా విద్యార్థుల యొక్క అంతర్గత నైపుణ్యాన్ని వెలికి తీయవచ్చని, భవిష్యత్తులో పోటీ పరీక్షలకు సన్నద్ధం కావడానికి ఉపయోగపడతాయన్నారు. ఈ టాలెంట్ టెస్ట్ లో వివిధ మండలాలకు చెందిన 20 జట్లు పాల్గొన్నాయి. టాలెంట్ టెస్ట్ లో మొదటి బహుమతి స్థానిక గీతం టాలెంట్ స్కూల్ కైవసం చేసుకోగా, రెండవ బహుమతిని జెడ్పీహెచ్ స్కూల్, మామిడిపల్లి, మూడో బహుమతి జెడ్పీహెచ్ స్కూల్, హరిపురం గెలుచుకున్నాయి. మొదటి బహుమతిగా 5,000రూపాయలు నగదు బాలు ఫ్రెండ్స్ టీం, రెండో బహుమతిగా 3,000రూపాయలు నగదు శిక్షణ సంస్థ సిబ్బంది, మూడో బహుమతిగా 2,000రూపాయలు నగదు గణిత ఉపాధ్యాయుడు ప్రశాంత్ అందజేశారు.

## సా..గుతున్న పనులు

### -రెండేళ్లైనా పూర్తికాని వైనం

**జలుమూరు, నవంబరు 16(వార్త):** శ్రీముఖలింగంలో ప్రతి ఇంటికి తాగునీరు అందిస్తామని రెండు యెల్లా క్రితం పనులు ప్రారంభించారు. నేటికీ ఆ పనులు పూర్తి కాలేదు. సిసి రోడ్డు మరియు కాలువలు తీసి పైపులు వేశారు. కానీ తప్ లు పెట్టలేదు ట్యాంక్ నుండి ఇవ్వాల్సిన మెయిన్ కనెక్షన్ కూడా ఇవలేదు, నీరు రాకపోవడంతో ఆ పైపులు దిక్కుముక్కు లేకుండా ఉన్నాయి. చుట్టుపక్కల చిన్న చిన్న గ్రామాలకు బాగానే నెల్లు వస్తున్నయి అని, ఒక మేజర్ పంచాయతీ లో పనులు జరగకపోవడంతో ప్రజాలు గ్రహం తో పైపులు పూర్తిగా పాడవుతున్నాయని ఆరోపిస్తున్నారు.



# జిల్లాస్థాయి నవోదయ మోడల్ టెస్ట్‌కు .. 120 మంది విద్యార్థులు

### -ఒడియా మాధ్యమం పరీక్ష విజయవంతం

**మందస, నవంబరు 16(వార్త):** మందస పట్టణంలోని ఒడియా ప్రాథమిక పాఠశాలలో యూటీఎఫ్ మందస శాఖ ఆధ్వర్యంలో జిల్లాస్థాయి నవోదయ మోడల్ టెస్ట్ నిర్వహించారు. నవోదయ మోడల్ టెస్ట్ కు 120 మంది విద్యార్థులు హాజరయ్యారని, ఒడియా మాధ్యమం మోడల్ నవోదయ టెస్ట్ విజయవంతమయ్యిందని మందస మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు జగదీష్ బడిత్య, దాసరి ఈశ్వరరావు తెలిపారు. జిల్లాలోని మందస, కంచిలి, సోంపేట, కవిటి, బూర్జ మండలాల నుండి 120 మంది విద్యార్థులు పాల్గొన్నారు. మొదటగా ప్రశ్నపత్రాన్ని జిల్లా కార్యదర్శి గున్న రమేష్, పూర్వపు కార్యదర్శి రాజాన పరమేశ్వరరావు ఆవిష్కరించారు. పరీక్షలో ప్రధమ స్థానం కంచిలి మండలంలోని బడ్డాయిపుట్టుగ పాఠశాలకు చెందిన పొట్టి జ్యోత్స్న కైవసం చేసుకోగా, ద్వితీయ స్థానం కంచిలి మండలానికి చెందిన సాగరినువాగం పాఠశాల విద్యార్థిని శ్రావణిప్రధాన్, తృతీయ, చతుర్ధ స్థానాల్లో అలెనప్రధాన్ , మధియ చిన్మయలతో పాటు 10వ స్థానాలు పొందిన వారికి బహుమతులు అందజేశారు. కార్యక్రమ పరిశీలకులుగా డిప్యూటీ ఇన్స్పెక్టర్ ఆఫ్ ఒడియా దుర్గాప్రసాద్ చౌదరి(శ్రీకాకుళం) హాజరయ్యారు. ముఖ్యఅతిథిగా యూటీఎఫ్ జిల్లా అధ్యక్షుడు లండ బాబురావు హాజరై గెలుపొందిన విద్యార్థులకు బహుమతి ప్రదానోత్సవం చేశారు. ప్రభుత్వ బడులు



కాపాడదానికి యూటీఎఫ్ ఎఫ్ నిరంతరం కృషి చేస్తుందని తెలిపారు.



శ్రీకాకుళం జిల్లాలో మైనర్ మీడియంగా ఉన్న ఒడియ విద్యను బలోపేతం చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి గున్న రమేష్ మాట్లాడుతూ ఒడియా విద్యార్థుల అభ్యున్నతికి యూటీఎఫ్ అండగా ఉంటుందని, నిరంతరం వారికి సహాయ సహకారాలు అందిస్తామన్నారు. కార్యక్రమానికి ఆర్థిక సహాయాన్ని అందించిన జిల్లా పూర్వపు కార్యదర్శి రాజాన పరమేశ్వరరావు మాట్లాడుతూ ప్రతీ సంవత్సరం మందస మండలంలో ఇదే మాదిరిగా ఒడియా విద్యార్థులకు క్విజ్ కాంపిటేషన్, మోడల్ నవోదయ టెస్ట్ నిర్వహణకు తన వంతు సహాయ సహకారాలు అందజేస్తానని, తద్వారా ఒడియా మాధ్యమ విద్యార్థులలో పోటీ తత్వం పెంపొందుతుందన్నారు. కార్యక్రమంలో మండల యూటీఎఫ్ కోశాధికారి సోమనాథ్ శిస్టు, సహాధ్యక్షుడు ప్రియాంక మహారాణా, పూర్వపు అధ్యక్షుడు పిన్నింటి కొండలరావు, ఆంధ్రప్రదేశ్ ఒడియా టీచర్స్ అసోసియేషన్ మందస మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు కేసీహెచ్ మహంతి, శంకర్ మహరణా, శ్రీనివాస్ బెహరా, అంపోలు వల్లభరారావు, సింహాచలపతి, కంసు ఖగేస్, ఖగేష్ నాయక్, సవర దుర్యోధన, ప్రసాద్ పాత్రో, మంజులమహారాణా, కంసు శాంతి, శాంతికుమారిపాడి, కుసుమాంజలిపాయికో, సత్యానంద బెహరా, నల్ల కిరణ్, రామచంద్ర పాణిగ్రహి, నల్ల నాగేశ్వరరావు, తమ్మినాన రాంప్రసాద్, ఉమా బిస్వాల్, వైకుంఠ బెహరా, రజితేంద్ర రెడ్డి, రవీంద్ర పాడి, శ్రీహరిగౌడు, జిగ్నేషో గౌడో తదితరులు పాల్గొన్నారు.

# ఆదర్శ క్రమంలో ముందుకు సాగుదాం

### -జన సైనికుల ఆత్మీయ కలయిక

**మెళియాపుట్టి, నవంబరు 16(వార్త):** ప్రజలకు సేవ చేయడంలో గాని, గ్రామాన్ని అభివృద్ధి పరచడంలో గాని సమన్వయంతో ముందుకు సాగుతూ గ్రామ, మండల, జిల్లా, ప్రాంతాలకు అతీతంగా పదిమందికి ఆదర్శంగా ముందుకు సాగుదామని జనసేన కార్యకర్తలు, నాయకులు ఆత్మీయ సమావేశాన్ని నిర్వహించుకున్నారు. దీనికి సంబంధించి వివరాల్లోకి వెళితే మెళియాపుట్టి మండలం పరిధిలో గల పరుశురాంపురం పంచాయతీ, నందవ గ్రామంలో గిరిజనసేన కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి సవర రామ్మూర్తి, లక్ష్మీపురం కిరణ్ కుమార్ ల నేతృత్వంలో పంచాయతీ జనసైనికులతో ఆదివారం నాడు ఆత్మీయ సమావేశాన్ని నిర్వహించుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూనే గ్రామాలు, పంచాయతీలలో ఉన్న ప్రజా సమస్యలను గుర్తించి వాటిని నాయకుల, అధికారుల దృష్టికి తీసుకుని వెళ్లి వాటి పరిష్కారానికి కృషి చేయాలని, రానున్న రోజులలో జరగనున్న పంచాయితీ ఎన్నికలలో 18సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్క యువతి - యువకులకు ఓటు నమోదు చేసుకునే విదంగా గ్రామాలలోనున్న జనసైనికులు పని చేయాలని వివిధ అంశాలపై చర్చించుకున్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి సవర రామూర్తి, లక్ష్మీపురం కిరణ్ కుమార్, ఢిల్లీ, సోమేశ్, యాంగ్ కుమార్, జనసైనికులు, యువకులు పాల్గొన్నారు.





# సత్యసాయి బాబా ఆలోచనలు ప్రజలకు ప్రేరణ




**పలాస, నవంబరు 16(వార్త):** శ్రీ సత్య సాయి బాబా ఆశయాలను,ఆలోచనలను ప్రజలకు పేరణగా నిలవాలని పలాస ఎమ్మెల్యే గౌతు శిరీష అన్నారు.

ఆదివారం భగవాన్ శ్రీ సత్యసాయి బాబా శత జయంతి వేడుకల సందర్భంగా కాశీబుగ్గ పద్మనాభపురం వద్ద శ్రీ సత్య సాయి స్పిరిచువల్ ట్రస్ట్ వారి ఆధ్వర్యంలో ఫోటో ఎగ్జిబిషన్ కార్యక్రమంలో పలాస ఎమ్మెల్యే పాల్గొని ఫోటో ఎగ్జిబిషన్ను తిలకించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ శ్రీ సత్య సాయి బాబా ఆశయాలను, ఆలోచనలను, ఆదర్శాలను, మరింతగా ముందుకు తీసుకువెళ్లాలని సూచించారు. శ్రీ సత్య సాయిబాబా ఆశయాలు, ఆలోచనలు సాధారణ మానవ జీవితాన్ని ధ్యానసమా మార్గంలో పెట్టేలా, ప్రేమ, సేవా భావన, అంతర్వ్యక్తిగత దైవత్వాన్ని గుర్తించేలా దోహదపడతాయి అన్నారు. అన్ని జీవులను ప్రేమించండి, అందరికీ సేవ చేయండి, ఎప్పుడూ సహాయం చెయ్యండి, ఎవ్వరికి హాని కాబోడదుఆయన ముఖ్యమైన సందేశాలు అని చెప్పారు. సత్యం, ధర్మం, శాంతి, ప్రేమ, అహింస ఒంటి ఈ పంచమూల విలువలను ప్రతిదినంలో పాటించాలని కోరారు. ఈ సేవా కార్యక్రమానికి భాగస్వామ్యం అయినందుకు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక ట్రస్టు సభ్యులు సి.జే రావు, రామ్ చరణ్, లోడగల కామేశ్వరరావు, పీరుకట్ల విఠల్, మల్లిపెద్ది నరేంద్రబాబు (చిన్ని), సూర్య నారాయణ, సప్ప నవీన్ తదితరులు పాల్గొన్నారు.

## మృతుల కుటుంబాలకు పరామర్శ



**సోంపేట, నవంబర్ 16(వార్త):** సోంపేట మండలంలో వైసీపీ సానుభూతిపరులైన పలు కుటుంబాల్లో వ్యక్తులు మృతి చెందడంతో ఆయా కుటుంబాలను జడ్పిటిసి ప్రతినిధి, పలాసపురం సర్పంచ్ తడక జోగారావు ఆదివారం పరామర్శించారు. బారువ గ్రామంలో తుమ్మిడి యోగేశ్వరరావు తల్లి మృతి చెందడంతో ఆ కుటుంబాన్ని పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. అలాగే సుంకిడి గ్రామంలో వైసీపీ సీనియర్ నాయకులు బతకల గణపతి భార్య జగదాంబ మృతి చెందడంతో ఆ కుటుంబానికి పరామర్శించి తన ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమంలో జింక్ భద్ర ఉపసర్పంచ్ షావుకారి జానకిరావు, గోవిందు, మాజీ ఏ ఎం సి చైర్మన్ బతకాల మోహనరావు తదితరులు వున్నారు.


## రామ్మూర్తి కుటుంబానికి అండగా .. శ్రీ వృక్ష విద్యా సంస్థల యాజమాన్యం



**కవిటి, నవంబరు 16(వార్త):** కవిటి మండలం పొందూరు పుట్టుగ గ్రామానికి చెందిన దూగాన రామ్మూర్తి (43) తన కుమారుడు ప్రణయ్ (17) తో కలిసి ద్విచక్ర వాహనంపై వెళ్తుండగా అక్టోబర్ 16వ తేదీన జరిగిన రోడ్డు ప్రమాదంలో ఇరువురు తీవ్ర గాయాలు పాలైన విషయం తెలిసిందే. ప్రణయ్ ఆసుపత్రి నుంచి క్షేమంగా ఇంటికి చేరుకోగా... సుమారు నెల రోజులు ఆసుపత్రిలో చికిత్స పొందుతూ రామ్మూర్తి మృతి చెందిన విషయం తెలుసుకొని విశాఖపట్నం కు చెందిన శ్రీ వృక్ష విద్యా సంస్థల యాజమాన్యం మృతుని కుటుంబానికి రూ.50 వేల ఆర్థిక సహాయం అందజేశారు. ఈ మేరకు గ్రామస్తులు శ్రీ వృక్ష విద్యా సంస్థల యాజమాన్యం నకు కృతజ్ఞతలు తెలిపారు.

## అయ్యప్ప ఆలయంలో సంక్రమణం పూజలు

**ఇచ్ఛాపురం, నవంబరు 16(వార్త):** వృశ్చిక సంక్రమాణం సందర్భంగా అయ్యప్ప స్వామి వారి పంచాయతన దేవాలయం లో ఉదయం 4 గంటలకు మూలవిరాట్ కు అష్టాదశ అభిషేకములు,ప్రత్యేక అలంకరణ, విశేష పూజలు, అనంతరం స్వామి వారికి పంచ హరతులు, నక్షత్ర హరతులు,కార్యక్రమం నిర్వహించారు. స్వాములు, భక్తులు, యావన్మంది పెద్ద ఎత్తున పాల్గొని స్వామిని దర్శించి అయ్యప్ప స్వామి కృపా కటాక్షములు పొందారు. దుర్గా గురుస్వామి శిష్యుడు ఆసి కృష్ణారెడ్డి గురు స్వామి ఆధ్వర్యంలో పూజలు నిర్వహించారు.



జాతీయ వార్త
తెలుగు దిన పత్రిక
శ్రీకాకుళం

## బద్రిలో నీలమ్మ తల్లి మండపం ప్రారంభం



**సారవకోట, నవంబరు 16(వార్త):** బద్రి గ్రామంలో పాతపట్నం నీలమ్మతల్లి అమ్మవారి మండపం ఆదివారం ఘనంగా ప్రారంభమైంది. ఈ మండపాన్ని మాజీ మంత్రి ధర్మాన కృష్ణదాస్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామ ప్రజల భక్తి, విశ్వాసాలకు నిలువెత్తు నిదర్శనంగా ఈ మండప నిర్మాణం నిలిచిపోతుందని పేర్కొన్నారు. గ్రామ అభివృద్ధికి ప్రభుత్వం ఎల్లప్పుడూ కట్టుబడి ఉందని తెలిపారు. కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు బగ్గు రామకృష్ణ, జిల్లా కార్యదర్శి యాళ్ల శ్యామసుందర్, నియోజకవర్గ ప్రచార కమిటీ అధ్యక్షులు పల్లి కృష్ణారావు, మండల పంచాయతీరాజ్ అధ్యక్షులు బాడాన కృష్ణారావు, మండల రైతు విభాగ అధ్యక్షులు మెండ సూర్యనారాయణ, మండల కార్యవర్గ సభ్యులు బోర శ్రీరామమూర్తి, పొన్నాన ప్రసాద్, మెండ వేణుగోపాలరావు, మెండ భాస్కరరావు, కత్తిరి మోహన్ దాస్, మండల ఉపాధ్యక్షులు మజ్జి అప్పన్న తదితరులు పాల్గొన్నారు. గ్రామ ప్రజలు భారీ సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# సోంపేట మెయిన్ రోడ్డుకు మోక్షమెప్పుడు?

**-రాళ్లు తేలిన రోడ్డుపై నీటి తడుపులతో కాలక్షేపం**

**-తారుపోతకు ముందుకు రాని కాంట్రాక్టర్**

**-నరకం చూస్తున్న ప్రజలు**



**సోంపేట, నవంబరు 16(వార్త):** అడుగడుగునా గోతులతో అధ్వాన్నంగా మారిన సోంపేట మెయిన్ రోడ్డుకు ఇప్పటికీ మోక్షం కలగలేదు. సమస్య తీవ్రం కావడం, ప్రజల నుంచి తీవ్ర విమర్శలు వస్తున్న నేపథ్యంలో పత్రికల్లో వచ్చిన వార్త కథనాలపై స్పందించిన స్థానిక రోడ్లు భవనాల శాఖ అధికారులు ఎట్టకేలకు కాంట్రాక్టర్‌ను ఒప్పించి గోతుల్లో రాళ్లు ఇసుక పోసి కప్పించడం వరకు కొంత బాగానే ఉంది. దీని కారణంగా రోడ్డుపై పెద్ద వాహనాలు ప్రయాణించే సందర్భాల్లో ఉవ్వెత్తున లేచిన దుమ్ము ధూళితో రోడ్డంతా వ్యాపించి రోడ్డుపై తిరిగాడే జనం తట్టుకోలేని పరిస్థితి ఏర్పడుతుంది. గతంలో వర్షాలు కురిసే సందర్భంలో కొంతవరకు ఈ పరిస్థితి పర్వాలేదనిపించినప్పటికీ ఆ తరువాత ఎండలు పెట్టడంతో పరిస్థితి మళ్ళీ యధాస్థితికి వచ్చింది. ముందు వేసిన రాళ్లపై దారుతో లేయర్ వేసి మరమ్మతుల పనులు పూర్తి చేయాల్సి ఉండగా చివరి తంతు చేయడానికి కాంట్రాక్టర్ ముందుకు రాకపోవడంతో సమస్య మళ్ళీ మొదటికి వచ్చింది. తారు వేయకపోవడంతో మళ్లీ రాళ్లు తేలి వాహనదారులకు మరింత సమస్య కలిగించే పరిస్థితి లేకపోలేదు. స్థానిక ఆర్ అండ్ బి శాఖ ఇంజనీర్ విక్రమ్ ఈ సమస్యపై తనదైన రీతిలో స్పందిస్తూ ప్రతిరోజు వాటర్ ట్యాంకర్ తో మెయిన్ రోడ్ లో విపరీతంగా ధూళి ఎగురుతున్న ప్రాంతాల్లో నీటి తడుపులు చేయిస్తున్నారు. ఇలా చేయడం వారికి కూడా ఎనలేని భారంగా మారుతుంది. మరోవైపు మరమ్మతులు కూడా చేయించలేని దుస్థితిలో ప్రభుత్వం ఉందంటూ జనం సెటైర్లు వేస్తున్నారు. మౌలిక సదుపాయాల కల్పనకు అందులో రోడ్ల అభివృద్ధికి అగ్ర తాంబూలం ఉంటుందని చెబుతున్న కూటమి పాలకులు సోంపేట వంటి మండల కేంద్రంలో మెయిన్ రోడ్డును ఎంతగా నిర్లక్ష్యం చేయడం పట్ల స్థానిక కూటమి పార్టీల నేతల నుంచే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ప్రజల నుంచి వస్తున్న విమర్శలు తట్టుకోలేక, సమాధానాలు చెప్పలేక నేతల పరిస్థితి ఘోరంగా మారింది. ఇచ్చాపురం ఎమ్మెల్యే అశోక్ బాబు కూడా సోంపేట సమస్యను పూర్తిగా పట్టించుకోవడంలేదని స్థానికులు చర్చించుకుంటున్నారు. గత సాధారణ ఎన్నికల్లో సోంపేట మండలం కూడా తెలుగుదేశం అభ్యర్థికి భారీ మెజార్టీ ఇచ్చిందని గుర్తు చేస్తున్నారు. నిరంతరం ప్రజలు ఎదుర్కొనే ఇటువంటి సమస్యను గాలికి వదిలేయడం ఎంత మాత్రం తగదని పలువురు పేర్కొంటున్నారు.

## ఆయిల్ ట్యాంకర్ ని ఢీకొని బైకర్ దుర్మరణం



**ఇచ్ఛాపురం, నవంబరు 16(వార్త):** పురుషోత్తం చెక్ పోస్ట్ వద్ద నేషనల్ హైవేపై మోటార్ సైకిల్ ను ఢీకొన్న ఆయిల్ ట్యాంకర్ లారీ. ఈ ప్రమాదంలో బైక్ నడుపుతున్న ఒరిస్సా రాష్ట్రం , గంజాం జిల్లా,అల్లాడి పూర్ గ్రామానికి చెందిన కర్రీ దుర్యోధన రెడ్డి (30) అక్కడికక్కడే చనిపోగా, బైక్ మీద కూర్చున్న తన స్నేహితుడు అదే గ్రామానికి చెందిన చినపాన చంద్రయ్య రెడ్డి (28) అతనికి కూడా బలమైన గాయాలు తగిలి ఇచ్ఛాపురం ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స నిమిత్తం చేరారు. దీనిపై ఇచ్ఛాపురం టౌన్ ఎస్ఐ ముకుంద రావు ఆయిల్ ట్యాంకర్ డ్రైవర్ పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## సమాజంలో కుటుంబ వ్యవస్థ పటిష్టం



**మందస, నవంబరు 16(వార్త):** సమాజంలో కుటుంబ వ్యవస్థ పటిష్టమైనదని, భూమి మీద మానవ మనుగడకు సృష్టిలో మహిళలకు మాతృత్వం వరమని, దత్తత మరో మార్గమని శ్రీకాకుళం జిల్లా బాలల రక్షణ విభాగం లీగల్, ప్రొహిబిషన్ అధికారి టి.లక్ష్మణరావు అన్నారు. మందస పట్టణంలోని ఎంపీడీఓ కార్యాలయం సమావేశమందిరంలో జరిగిన జాతీయ దత్తత అవగాహన మాసోత్సవాల కార్యక్రమంలో భాగంగా ఆయన మాట్లాడుతూ సమాజంలో వివిధ కారణాలవల్ల పుట్టిన పిల్లలను అనవసరంగా చంపే హక్కు ఎవరికీ లేదని, సమీప ఆరోగ్య కేంద్రాల వద్ద ఏర్పాటు చేసిన ఊయలలో వేయాలని సూచించారు. మిషన్ వాత్సల్య బాలల రక్షణ కార్యక్రమంలో భాగంగా ఐసీడీఎస్ మందస సీడీపీఓ పెద్దింటి అరుణ మాట్లాడుతూ అవాంఛిత గర్భం దాల్చిన పిల్లలను కన్నవారు బాలల రక్షిత గృహాలకు ఎవరి ద్వారా అయిన అప్పగించవచ్చని, వారి పేర్లను రహస్యంగా ఉంచబడతాయని తెలిపారు. కార్యక్రమంలో ఐసీడీఎస్ సూపర్ వైజర్లు సీహెచ్ రామలక్ష్మి, జె.లక్ష్మి, పి.జయలక్ష్మి, బాలల రక్షణ సిబ్బంది శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.



## లారీ బోల్తా.. డ్రైవర్‌కు గాయాలు



**పలాస, నవంబరు 16(వార్త):** శాసనం సమీపంలో కార్యాలయం వద్ద ఆదివారం లారీ బోల్తా పడిన సంఘటనలో డ్రైవర్ నానికు తీవ్ర గాయాలయ్యాయి. ఆదివారం సంభవించిన రోడ్డు ప్రమాదంలో డ్రైవర్ కు చికిత్స కోసం పలాస ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఇచ్ఛాపురం నుంచి పలాస టోల్గేట్ వెళ్లేందుకు ప్రయత్నం చేశాడు. పలాస ఎమ్మెల్యే కార్యాలయం వద్ద మలుపు తీసుకునేందుకు ప్రయత్నిస్తుండగా అదుపు చేయలేక నియంత్రణ కోల్పోయి ప్రమాదం సంభవించదని స్థానికులు అంటున్నారు. ఈ విషయాన్ని స్థానిక గమనించి డ్రైవర్ను క్యాబిన్ లో చిక్కుకున్న డ్రైవర్ని గమనించి బయటకు తీశారు. హుటాహుటిన పలాస ప్రభుత్వ హాస్పిటల్ కి తరలించారు. ఈ మేరకు కాశిబుగ్గ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## శ్రీముఖలింగానికి పోటెత్తిన భక్తులు



**జలుమూరు, నవంబరు 16(వార్త):** జలుమూరు మండలంలో దక్షిణ కాశీగా పేరు గాంచినా శ్రీముఖలింగానికి భక్తుల తాకిడి పెరిగింది. ఆదివారం జిల్లాలోని పలు ప్రాంతాల నుంచి శ్రీముఖలింగేశ్వరుని దర్శించుకునేందుకు భక్తులు తరలివచ్చారు. ఎస్పీ ఆదేశాల మేరకు పటిష్ఠ బందోబస్తు ఏర్పాటు చేశామని జలుమూరు ఎస్సై అశోక్ బాబు తెలిపారు. భక్తులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా అన్ని ఏర్పాట్లు చేశామని ఈవో తెలిపారు.

## పర్యావరణ పరిరక్షణే 'గో గ్రీన్ మందస' ధ్యేయం

**-యజ్ఞంలా సాగుతున్న మొక్కలు నాటివేత**

**మందస, నవంబరు 16(వార్త):** మందసను హరిత మందసగా మార్చడానికి గ్రామ పెద్దలు ఎంతో కృషి చేస్తున్నారు. మొక్కలు నాటడమే కాకుండా, వారిని సంరక్షించడానికి ట్రీగార్డ్స్ ఏర్పాటు చేస్తున్నారు. కొంతమంది పెద్దలు మరో అడుగు ముందుకు వేసి, మొక్కలను దత్తత తీసుకుని, పెంచి పెద్ద చేస్తున్నారు. దీనిలో భాగంగా ఆదివారం గో గ్రీన్ మందస ఆధ్వర్యంలో మొక్కలు నాటారు. నూరవ మొక్కను నాటి, రెట్టించిన ఉత్సాహంతో నాయకులు కార్యక్రమంలో పాల్గొన్నారు. మందస మెయిన్ రోడ్ లో కొత్తవీధి నుండి హైస్కూల్ జంక్షన్ వరకు గో గ్రీన్ సంస్థ ఆధ్వర్యంలో మొక్కలు నాటే కార్యక్రమం విజయవంతంగా పూర్తి అయ్యిందని తెలిపారు. ఈ సందర్భంగా ప్రముఖ సంఘ సేవకుడు గిన్ని తిరుపతిరెడ్డి మాట్లాడుతూ జులై 27న ప్రొఫెసర్ పట్నాల మోహనరావుఆచారి మొదటి మొక్క నాటి ప్రారంభించిన ఈ కార్యక్రమం ప్రతి ఆదివారం మొక్కలు నాటే లక్ష్యంతో 20వారాలుగా కొనసాగిందన్నారు. వ్యాపారవేత్త ఇప్పిలి కేశవరావు వందవ మొక్క నాటడంతో మెయిన్ రోడ్ లో మొక్కలు నాటే కార్యక్రమం పూర్తి అయ్యిందని గో గ్రీన్ ప్రతినిధుల మధ్య ఎంతో ఉత్సాహపూరితంగా ప్రకటించారు. గో గ్రీన్ సభ్యులు ఇప్పిలి కేశవరావు, కర్రి హేమంతరావు. బాలరాజు మాట్లాడుతూ మెయిన్ రోడ్ లో మొక్కలు నాటడం ఈ రోజుతో పూర్తయినప్పటికీ కార్యక్రమం దీర్ఘకాలం కొనసాగుతుందన్నారు. ఎస్.రామకృష్ణ, కుశరాజు మాట్లాడుతూ నీల్ మోహన్ ఫౌండేషన్ వారి ఆర్థిక సహకారంతో నాటిన ప్రతి మొక్క పెరిగినంతవరకు ప్రతి ఒక్కరూ బాధ్యతగా చూసుకోవాలని కోరారు. మొక్కలు నాటే కార్యక్రమం ప్రారంభం నుండి ఇప్పటి వరకు పాల్గొన్న సభ్యులందరికీ, రోడ్డు డివైడర్ ఎదురుగానున్న మొక్కలకు నీరు పోసి సంరక్షిస్తున్న గిన్ని తిరుపతి రెడ్డి, వడ్డి చంద్రశేఖరం, దుర్గాప్రసాద్ పాణిగ్రాహి, సుధారాణిపండా, శ్రీనివాస్ పాడి, ఇప్పిలి కేశవరావు తదితరులకు పట్నాల మోహనరావుఆచారి పేరుపేరునా అభినందనలు తెలిపారు. కార్యక్రమంలో బాలు, మోహనబెహరా, ప్రఫుల్లబెహరా, మట్ట గణేష్, ప్రసాద్ చౌదరి, శ్రీనివాస పాఢి, మైమ పండిట్, మామిడి కోదండరావు పాల్గొన్నారు.



## కళింగ వైశ్య కార్పొరేషన్ డైరెక్టర్ సంతోష్‌కి ఘన సన్మానం



**ఇచ్ఛాపురం, నవంబరు 16(వార్త):** ఇచ్ఛాపురం మున్సిపాలిటీకి చెందిన వూన సంతోష్ కుమార్‌ని కళింగ వైశ్య వెల్ఫేర్ డెవలప్మెంట్ కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్‌గా ఇటీవల నియమించారు. ఈ సందర్భంగా ఇచ్ఛాపురం పట్టణ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు పత్రి తవిటయ్య ఆధ్వర్యంలో శ్రేణులంతా ఆయన్ని ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ ప్రతిపక్షంలో పార్టీకి ఎనలేని సేవలు అందించిన సంతోష్ కుమార్ కి గౌరవప్రదమైన నామినేటెడ్ పోస్ట్ రావడం పట్ల తమ హర్షాన్ని వ్యక్తం చేశారు. తెలుగుదేశం పార్టీలో కష్టపడిన కార్యకర్తకు ఎల్లప్పుడూ న్యాయం జరుగుతుందని,అందరూ పార్టీకి కంకణబద్ధులై పనిచేయాలని, ఇచ్ఛాపురం మున్సిపాలిటీకి చెందిన సంతోష్ కుమార్ కి పదవి కేటాయించిన ప్రభుత్వ విప్,ఇచ్ఛాపురం నియోజకవర్గం శాసనసభ్యులు బెందాళం.అశోక్ కి మూకుమ్మడిగా కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ సందర్భంగా వూన. సంతోష్ కుమార్ మాట్లాడుతూ రాష్ట్ర కార్పొరేషన్ డైరెక్టర్ గా తనని నియమించిన స్థానిక శాసనసభ్యులు బెందాళం. అశోక్ కి, వ్యవసాయ శాఖ మాత్యులు కింజరాపు అచ్చంనాయుడు కి, కేంద్ర పౌర విమానయాన శాఖ మాత్యులు శ్రీకాకుళం పార్లమెంట్ సభ్యులు కింజరాపు.రామ్మోహన్ నాయుడు కి, ఐటీ శాఖ మాత్యులు, తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శినారా లోకేష్ కి, ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబు నాయుడు కి తన ధన్యవాదాలు తెలియజేశారు. తన రాజకీయ ప్రయాణంలో అన్నివేళలా అండదండగా నిలిచిన బెందాళం.అశోక్ గారికి, కళింగ వైశ్య సాధికారిక సమితి రాష్ట్ర కన్వీనర్ బోయిన గోవిందరాజుల కిఎల్లప్పుడూ రుణపడి ఉంటానని, తనకిచ్చిన బాధ్యతను సక్రమంగా నెరవేర్చి,కులానికి,పార్టీకి వన్నె తెచ్చే విధంగా పనిచేస్తానని తెలియజేశారు.తనకి శుభాకాంక్షలు తెలియజేయటానికి వచ్చిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా తన ధన్యవాదాలు తెలియజేశారు.

## తేలుకుంచిలో ముగిసిన ఎన్ఎస్ఎస్ శిబిరం



**ఇచ్ఛాపురం, నవంబరు 16(వార్త):** ఇచ్ఛాపురం ప్రభుత్వ డిగ్రీకళాశాల ఎన్ఎస్ఎస్ విభాగం వారు తేలుకుంచిలో ఆదివారం మొక్కలు నాటారు. 82 ఏళ్ల దేవకమ్మకు వాలంటీర్స్ సన్మానం చేశారు. ముగ్గులు, మ్యూజికల్ చైర్ విజేతలకు బహుమతులు అందించారు. ఎంపీటీసీ సూర్య నారాయణరెడ్డి మాట్లాడుతూ ఈ వారం రోజులు తమ గ్రామంలో శిబిరం గా ఎంచుకుని గ్రామం ను క్లీన్ చేసి పరిశుభ్రత పై అవగాహన కల్పించడం బ్యాంకింగ్ సేవలు గురించి, సంతకం నేర్పించడం , ఓటరు నమోదు కార్యక్రమాలు,మొక్కలు నాటడం, దేవాలయాలను శుభ్రం చేయడం వంటి కార్యక్రమాలు చేసి మా బిడ్డలు గా ఈ గ్రామంలో క్రమశిక్షణ కలిగి మాతో గడిపినందుకు ధన్యవాదాలు తెలిపారు. సర్పంచ్ రాజశేఖర్ రెడ్డి మాట్లాడుతూ ప్రైవేటు కళాశాల లో కేవలం చదువు నాలుగు గదులకు మాత్రమే పరిమితము కానీ ప్రభుత్వ కళాశాల విద్యార్థులు సేవా కార్యక్రమాలు తో పాటుగా చదువు చెప్తారు అనుభవం, సరైన అర్హతలు గల అధ్యాపకులు సేవలను మా పిల్లలైనా మీరు వినియోగించుకుని ముందుకు సాగాలని మీ జీవితం నీ బంగారు భవిష్యత్తు కి పునాదులు వేయాలని కోరారు. ప్రోజెక్టు ఆఫీసర్ సంతోష్ కుమార్ మాట్లాడుతూ మీ జీవన విధానం చదువు తో పాటు సేవ చేయడానికి కొంత సమయం కేటాయించడం మరియు యోగ ద్వారా మీ ఒత్తిడి ను జయించి జీవిత గమ్యాన్ని చేరుకోవడానికి కృషి పట్టుదల ఆత్మవిశ్వాసం తో ముందుకు సాగాలని కోరారు. గ్రామ ప్రజలకు పెద్దలకు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు శివకుమార్ పాల్గొన్నారు.

## మహిళల ఆర్థికాభివృద్ధికి పథకాలు దోహదం

**మందస, నవంబరు 16(వార్త):** మహిళల ఆర్థికాభివృద్ధికి ప్రభుత్వ పథకాలు దోహదం చేస్తాయని, వీటిని సద్వినియోగం చేసుకోవాలని వక్తలు అన్నారు. ప్రభుత్వ ఆదేశాల ప్రకారం మహిళా సంఘాల వార్షిక రుణ ప్రణాళిక అమలుకై బ్యాంకు, స్త్రీనిధి తదితర రుణాలు మైక్రో క్రెడిట్ ప్లాన్ ప్రకారం కన్వర్జెన్స్ పద్ధతిలో లైవ్ స్టాక్ యూనిట్స్ గ్రౌండింగ్ చేయాలని మండల పశు వైద్యాధికారి దువ్వాడ శ్రీకాంత్ అన్నారు. మండలమహిళా సమాఖ్య కార్యాలయంలో ఏపీఎం పైడి కూర్మారావు ఆధ్వర్యంలో ప్రభుత్వం పంచాయతీరాజ్ శాఖ ద్వారా జారీ చేసిన 517జీఓ ప్రకారం ఏర్పాటు చేసిన కన్వర్జెన్స్ మీటింగ్ లో ముఖ్య అతిథి గా పాల్గొని మాట్లాడారు. మహిళా సంఘాలు ఆదాయాబివృద్ధి కార్యక్రమాలలో ముఖ్యంగా లైవ్ స్టాక్ 692 పాడి ఆవులు, గేదెలు, గొర్రెలు మేకలు తదితర యూనిట్స్ గ్రౌండింగ్ చేసేటప్పుడు లబ్ధిదారులతో పాటు తప్పనిసరిగా వెటర్నరీ, వెలుగు సిబ్బంది సంయుక్తంగా డాక్యుమెంట్ చేసి, ఇన్సూరెన్స్ చేయించాలని సిబ్బందిని సూచించారు. ఏపీఎం పైడి కూర్మారావు మాట్లాడుతూ అన్ని సచివాలయాల పరిధిలో గల సిబ్బంది, లబ్ధిదారులు, వెలుగు క్లస్టర్ కోఆర్డినేటర్లు, వీఓఏలు, గ్రామ సంఘాల ప్రతినిధులతో ముందుగా సమావేశం నిర్వహించి.. రైతులు, మహిళా సంఘాల లబ్దిదారులకు ఇన్స్యూరెన్స్ తదితర అంశాలపై పూర్తిగా అవగాహన కల్పించాలని కోరారు. హరిపురం పశు వైద్యాధికారి కిల్లి ఉమాభారతి మాట్లాడుతూ పాడి ఉత్పత్తి పెరగడానికి మహిళలు ముఖ్యంగా మేలు జాతి పశువుల ఎంపికతో పాటు పచ్చగడ్డి పెంపకంపై దృష్టి పెట్టాలని అందరికీ అవగాహన కల్పించారు. కార్యక్రమంలో మండల స్థాయి సిబ్బంది, అకౌంటెంట్లు కళ్యాణి, కృష్ణకుమారి, డేటా ఎంట్రీ ఆపరేటర్ రాజారావు, వెలుగు క్లస్టర్ కోఆర్డినేటర్లు, అన్ని సచివాలయ పరిధిలో గల వెటర్నరీ అసిస్టెంట్లు పాల్గొన్నారు.



## మెడికల్ పీజీలో హిమానికి 114వ ర్యాంక్



**పలాస, నవంబరు 16(వార్త):** పీజీలో ఆల్ ఇండియా స్థాయిలో వైద్య రంగంలో డాక్టర్ హిమానికి 114వ ర్యాంకు కైవాసం చేసుకుంది. పలాస కాశీబుగ్గ ప్రముఖ వైద్యులు డాక్టర్ నటరాజ్ డాక్టర్ మంజుల వాళ్ల కుమార్తె ఎంబీబీఎస్ లో గోల్డ్ మెడల్ సాధించి పోస్ట్ గ్రాడ్యుట్ పీజీ లో ఆల్ ఇండియా మెడికల్ లో 114 వ ర్యాంకు సాధించిన శుభ సందర్భముగా మన ప్రాంతానికి ఎంతో గర్వంగా ఉందిని, ప్రాంతానికి సానప్పల సింహాచలంమెరుగైన సేవలు కోరారు. పలాస మున్సిపల్ కౌన్సిలర్ సానపాల సింహాచలం ఈ సందర్భముగా హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు.

## బిహార్ గెలుపుతో ఎన్డీయే ప్రభంజనం



**మెళియాపుట్టి, నవంబరు 16(వార్త):** బిహార్ గెలుపుతో ఎన్డీయే ప్రభంజనం దేశంలో మళ్ళీ కనిపించిందని బీజేపీ పార్టీ పాతపట్నం నియోజకవర్గ సమన్వయకర్త సలాన శరత్ కుమార్ అన్నారు. ఇటీవల బిహార్ ఎన్నికల్లో ఎన్డీయే గెలుపొందిన విషయం తెలిసిందే. ఈ క్రమంలో ఆదివారం నాడు స్థానిక మూడు రోడ్ల కూడలిలో ఆయన బిజెపి పార్టీ నాయకులతో కలిసి విజయోత్సవ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రానున్న 2029 ఎన్నికల్లో సైతం బీజేపీ పార్టీ ప్రభంజనం సృష్టిస్తుందన్నారు. మోదీతో దేశం అభివృద్ధి సాధ్యమని దేశంలో అన్ని రాష్ట్రాలు విశ్వసిస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో ఆయనతో బిజెపి పార్టీ జిల్లా నాయకులు సలాన రాఘవరావు, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు వనజంకి రమేష్, మండల పార్టీ అధ్యక్షులు నెమలిపురి రవికుమార్, మాజీ మండల పార్టీ అధ్యక్షులు నక్క వెంకట్రావు, బిజెపి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## సారవకోటలో ఘనంగా గ్రంథాలయ వారోత్సవాలు

**సారవకోట, నవంబరు 16(వార్త):** సారవకోట శాఖా గ్రంథాలయంలో ఆదివారం ఘనంగా గ్రంథాలయ వారోత్సవాలు నిర్వహించారు. గ్రంథాలయ పితామహులు శ్రీ అయ్యంకి వెంకటరమణయ్య రంగనాథన్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ అందాల అధికారి సందర్భంగా జే.నాగేశ్వరరావు మాట్లాడుతూ గ్రంథాలయ విశిష్టత వివరాలను తెలియజేశారు. కార్యక్రమంలో పలువురు విద్యార్థులు పాల్గొన్నారు.



జాతీయ
# వార్త
తెలుగు దిన పత్రిక

శ్రీకాకుళం



## కార్గో ఎయిర్‌పోర్టుకు కుదిరిన ఎంవోయూ

**పలాస, నవంబరు 16(వార్త):** కార్గో ఎయిర్‌పోర్టుకు సంబంధించిన ఎంవోయూ విశాఖలో శనివారం జరిగిన సీఐఐ సదస్సులో కుదిరింది. ఈ సందర్భంగా ఏపీటీపీసీ - ఏపీఐఐసిల మధ్య త్రైపాక్షిక ఒప్పందం కుదుర్చుకున్నరు. దీంతో ఉత్తరాంధ్ర పరిసర ప్రాంతాల్లో ఎగుమతి దిగుమతులకు అవకాశం కల్గింది. విశాఖ నుండి ఎయిర్ కార్గో ప్రారంభానికి ప్రభుత్వం కృషి, ముఖ్యమంత్రి చొరవ, కేంద్ర విమానయాన శాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు సహకారం అందించారు. ఈ సందర్భంగా ఏం. ఓ. యూ లు మార్చుకున్నారు. ఈ కార్యక్రమంలో కేంద్ర మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు, రాష్ట్ర ట్రేడ్ ప్రమోషన్ కార్పొరేషన్ చైర్మన్ వజ్జ బాబూరావు,ఎ ఎఐసిఎల్ సిఎస్ సీఈవో అజయ్ కుమార్, చైర్మన్ బిపిన్ చంద్ర, ఏపీటీపీసీ ఎండీ శేఖర్ బాబు, జనరల్ మేనేజర్ హనుమాన్ నాయక్ పాల్గొన్నారు.



## బొరిగివలసలో ..
## 18/1 సర్వే నెంబర్ సమస్యకు ముగింపు

### -ఎమ్మెల్యే బగ్గు రమణమూర్తి కృషితో పరిష్కారం



**నరసన్నపేట, నవంబరు 16(వార్త):** బొరిగివలస గ్రామ రెవెన్యూ పరిధిలో గత ఏడు సంవత్సరాలుగా పరిష్కారం కాని 18/1 సర్వే నెంబర్ సమస్య ప్రజలను తీవ్ర ఇబ్బందులకు గురిచేస్తూ వచ్చింది. ఈ సర్వే నెంబర్ పరిధిలో ఉన్న ఇళ్లు మరియు ఖాళీ స్థలాలు రిజిస్ట్రేషన్ కాకపోవడంతో, అక్కడి నివాసులు ఎన్నో సమస్యలను ఎదుర్కొన్నారు. ఈ అంశాన్ని నరసన్నపేట టౌన్ తెలుగుదేశం పార్టీ నాయకులు గౌరవనీయులైన శాసనసభ్యులు శ్రీ బగ్గు రమణమూర్తి దృష్టికి తీసుకెళ్లగా, ఎమ్మెల్యే వెంటనే స్పందించి సంబంధిత రేవెన్యూ శాఖ అధికారులతో మాట్లాడారు. అలాగే ఈ సమస్యను జిల్లా కలెక్టర్ దృష్టికి కూడా తీసుకెళ్లి పలు మార్లు విన్నవించారు. ఎమ్మెల్యే నిరంతర కృషి, పట్టుదల ఫలితంగా 18/1 సర్వే నెంబర్‌ను అధికారికంగా 18/7 సర్వే నెంబర్‌గా మార్చడం జరిగింది. ఈ కొత్త సర్వే నెంబర్ ఆధారంగా ఇప్పటి నుండి అక్కడి గృహాలు, స్థలాలకు రిజిస్ట్రేషన్ ప్రక్రియలు సజావుగా జరుగుతున్నాయి. దీంతో, ఏళ్ల తరబడి పరిష్కారం కాని సమస్యకు ముగింపు లభించింది. ఈ కీలక నిర్ణయంతో ప్రజలు ఉపశమనం పొందుతున్నారు. ఈ సమస్యను పరిష్కరించడంలో ప్రధాన పాత్ర పోషించిన మన శాసనసభ్యులు బగ్గు రమణమూర్తి కి, అలాగే నరసన్నపేట టౌన్ టిడిపి నాయకులకు ప్రజలు హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేస్తున్నారు.

## 18న మందసలో..
## ప్రత్యేక ఉచిత కంటి వైద్య శిబిరం

### -శంకర్ ఫౌండేషన్ క్యాంప్ జూనియర్ మేనేజర్ రామారావు

**మందస, నవంబరు 16(వార్త):** జిల్లా అంధత్వ నివారణ సంస్థ, శ్రీకాకుళం వారి సౌజన్యంతో భగవాన్ శ్రీసత్యసాయి శతవర్ష జన్మదినోత్సవ వేడుకలలో భాగంగా భగవాన్ శ్రీ సత్యసాయి సేవా సమితి, మందస వారి ఆధ్వర్యంలో ఈ నెల 18న శంకర్ ఫౌండేషన్ కంటి ఆసుపత్రి, శ్రీకాకుళం వారిచే ఉచిత కంటి వైద్యశిబిరం నిర్వహించబడుతుందని క్యాంప్ జూనియర్ మేనేజర్ టి.రామారావు(9848907299) చెప్పారు. ఉదయం 8గంటల నుండి మధ్యాహ్నం 2గంటల వరకు మందస పట్టణంలోని భగవాన్ శ్రీసత్యసాయి సేవాసమితి (బృందావనం) మహేంద్ర సినిమా హాలు ఎదురుగా శిబిరం జరుగుతుందన్నారు. కంటిపై వచ్చే కండ, మెల్ల కన్ను సరిచేయు శస్త్ర చికిత్సలు, 14సంవత్సరాల లోపు పిల్లలకు కాటరాక్ట్(శుక్లం), షుగర్ వ్యాధి గ్రస్తులకు వచ్చే కంటి నరం వ్యాధులకు శస్త్ర చికిత్సలు, కంటి గుడ్డుకి సంబంధించిన కొన్ని శస్త్ర చికిత్సలు, నల్లగుడ్డు మార్పిడి(శస్త్ర చికిత్సలు) తదితర అన్ని కంటి వ్యాధులకు ఉచితంగా కంటి పరీక్షలు జరుపబడుతుందన్నారు. శుక్లము ఆపరేషన్ కు ఎంపికైనా నిరుపేదలకు డాక్టర్ సలహా మేరకు కాటరాక్ట్ శస్త్ర చికిత్స(లెన్సు) అమర్చి ఉచితంగా ఆపరేషన్ చేయబడుతుందని, కంటి మీద కండ, మెల్లకన్ను సరిచేయుట, కంటి శుక్లాలు ఉన్న పెద్దలకు, పిల్లలకు ఎన్.టి.ఆర్. వైద్యసేవ పథకం ద్వారా ఉచితంగా ఆపరేషన్ చేయబడుతుందన్నారు. కంటి శిబిరానికి వచ్చువారు తప్పని సరిగా వారి ఆరోగ్యశ్రీకార్డు, ఆధార్ కార్డు, ఇతర గుర్తింపు కార్డు, ఫోన్ నెంబరు, రెండు జతల బట్టలు, కంచం, గ్లాసు తప్పని సరిగా తీసుకురావాలని సూచించారు. శిబిరంలో కంటి ఆపరేషన్ కు ఎంపికైనా వారికి అదే రోజున లేదా దఫాలు వారిగా ఆపరేషన్ కు శంకర్ ఫౌండేషన్ కంటి ఆసుపత్రికి బస్సులో తీసుకొని వెళ్ళబడుతుందని, తిరిగి క్యాంప్ స్థలం వద్దకు చేర్చబడుతూందన్నారు. కాటరాక్ట్ ఆపరేషన్ కు ఎంపిక కాబడిన వారిలో మధుమేహం(షుగర్), రక్తపోటు(బీపీ) ఆయాసంతో బాధపడుతున్నవారు వాడుతున్న మందులు, మందుల చీటీలు, మందుల కొనుక్కోవడానికి తగిన పైకము తెచ్చుకోవాలన్నారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఉద్యోగులకు, రిటైర్ట్ ఉద్యోగులకు, వారి కుటుంబ సభ్యులకు రుసుము తీసుకోకుండా అన్ని కంటి తనిఖీలు, ఆత్యాధునికమైన పద్దతిలో కంటి ఆపరేషన్లు నిర్వహించబడుతుందన్నారు. ఈహెచ్ఎస్ కార్డు, ఆధార్ కార్డు తప్పనిసరిగా తెచ్చుకోవాలన్నారు. ఆరోగ్య భద్రత, ఏపీఈపీ డీసీఎల్, ఈసీహెచ్ఎస్ ఉద్యోగులు వారి కుటుంబ సభ్యులకు కూడా ఉచిత కంటి తనిఖీ చేయబడుతుందని, ఉద్యోగులు వారి మెడికల్ హెల్త్ కార్డు తప్పక తీసుకురావాలని తెలిపారు. ఈ అవకాశాన్ని పరిసర గ్రామ ప్రజలంతా వినియోగించుకోవాలని కోరారు. మరిన్ని వివరాలకు 9494588963, 9949756659, 9392506642 అనే ఫోన్ నంబర్లు కు సంప్రదించాలన్నారు.

## కుటుంబ వ్యవస్థను కాపాడుకోవాలి

### -లయిదాం ఆశ్రమాధిపతి యాలాల శ్రీనివాసరావు

### -మోదుగులపుట్టిలో ఘనంగా వివేకానంద

### 25వ వార్షిక భక్తసమ్మేళనం

### -ప్రత్యేక పూజలు నిర్వహించిన ఎల్యే కుటుంబం

**పలాస, నవంబరు 16(వార్త):** మానవ సంబంధాలన్ని ఆర్థిక సంబంధాలుగా మారిన ఈ తరుణంలో కుటుంబ వ్యవస్థను కాపాడుకోవాలని అప్పుడే మెరుగైన సమాజాన్ని స్థాపించుకుంటామని లయిదాం ఆశ్రమాధిపతి యాలాల శ్రీనివాసరావు అన్నారు. పలాస మండలం మోదుగులపుట్టి గ్రామంలో ఆదివారం శ్రీరామక్రిష్ణా సేవా సమితి ఆధ్వర్యంలో నిర్వహించిన శ్రీరామక్రిష్ణా వివేకానంద భావ ప్రచార కార్యక్రమం, 25వ భక్త సమ్మేళన వార్షికోత్సవంలో విశిష్ట అతిథిగా పాల్గొని తన సందేశాన్ని అందించారు. అనంతరం నెమలికొండ సదానంద సరస్వతి, రంగారావు మాస్టారు, బెండికొండ సుబ్బలక్ష్మమ్మ, నరసింహాస్వామిలు ప్రవచనాలు చేపట్టారు. మోదుగులపుట్టి గ్రామంలో శ్రీరామకృష్ణా సేవా సమితి నిర్వాహకుల్లో ముఖ్యులు అవుగాన షణ్ముఖరావు బృందం ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో ముఖ్యఅతిథులుగా మాజీ మంత్రి గౌతు శ్యాంసుందర శివాజీ ప్రారంభం నుంచి ముగింపు వరకు పాల్గొన్నారు. అనంతరం ఎమ్మెల్యే గౌతు శిరీషా.. మాతృమూర్తి విజయమ్మతో కలిసి ప్రత్యేక పూజా కార్యక్రమాలు చేపట్టి వివేకానంద, రామకృష్ణ పరమహంస శారదామాతను దర్శించుకున్నారు. కార్యక్రమంలో నాయకులు లొడగల కామేశ్వరరావు, గురిటి సూర్యనారాయణ, అంబటి కృష్ణమూర్తి, పీరుకట్ల విఠల్‌రావు, బడ్డ నాగరాజు, బద్రి గోపాల్, సప్పు నవీన్, వంకల కూర్మారావు, దడియాల నరసింహులు, పానిల కృష్ణారావు తదితరులు పాల్గొన్నారు.



# 22న శ్రీకాకుళం అమరవీరుల స్మారక దినోత్సవం


### --విజయవంతం చేయాలని సీపీఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీ శ్రీకాకుళం జిల్లా కమిటీ పిలుపు



**పలాస, నవంబరు 16(వార్త):** మన దేశంలోని అర్ధవలస - అర్ధ భూస్వామ్య వ్యవస్థను రద్దు చేసి, దోపిడీ పీడనలు లేని నూతన ప్రజాస్వామిక విప్లవాన్ని విజయవంతం చేయడానికి వేలాదిమంది వీరులు తమ విలువైన ప్రాణాలను త్యాగం చేసి, ప్రజల కోసమే తమ తుది శ్వాస వరకూ విప్లవ పోరాటంలో నిలబడ్డారని , వారు నెలకొల్పిన విప్లవ సాంప్రదాయాలు, విలువలు, త్యాగాలు, నిబద్ధత మనకు విప్లవాదర్శ స్ఫూర్తినందిస్తున్నాయనీ, రక్తసిక్తమైన వారి విప్లవ మార్గంలో పయనించి, నూతన ప్రజాస్వామిక విప్లవాన్ని పరిపూర్తిచేసే కర్తవ్యాన్ని నిర్వర్తించాల్సిన బాధ్యత మనపై ఉందని సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ శ్రీకాకుళం జిల్లా కమిటి సహాయ కార్యదర్శి వంకల మాధవరావు అన్నారు. నవంబర్ 22న వజ్రపు కొత్తూరు మండలం మఱ్రిపాడులో జరగనున్న అమరవీరుల స్మారక కార్యక్రమానికి సంబంధించిన కరపత్ర ఆవిష్కరణ కార్యక్రమంలో ఆయన ఆదివారం పాల్గొంటూ మాట్లాడారు. భూస్వామ్య, సామ్రాజ్యవాద వ్యతిరేక పోరాటాలలో అమరులైన వీరులందరికీ న్యూ డెమోక్రసీ పార్టీ అరుణారుణ జోహార్లనర్పిస్తోందన్నారు. శ్రీకాకుళ సాయుధ రైతాంగ పోరాట కాలంలో అమరత్వం పొందిన పోరాట వీరుల నెత్తుటి స్మృతికి నివాళిగా శ్రీకాకుళం జిల్లా ఉద్యమ నేల ఉద్దానం గణపతి నగర్ లోని అమరవీరుల స్మారక స్థూపం వద్ద కామ్రేడ్ తామాడ గణపతి, కామ్రేడ్ డాక్టర్ చాగంటి భాస్కరరావుల అమరత్వం పొందిన రోజయిన నవంబర్ 22వ తేదీన న్యూ డెమోక్రసీ పార్టీ నిర్వహిస్తున్న శ్రీకాకుళ అమరవీరుల స్మారక కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించిన న్యూ డెమోక్రసీ పార్టీ జిల్లా కమిటీ సభ్యులు గొరకల బాలకృష్ణ మాట్లాడుతూ అర్ధవలస, అర్ధభూస్వామ్య వ్యవస్థ రద్దు కోసం... సమ సమాజ నిర్మాణం కోసం భారత విప్లవోద్యమ నిర్మాణంలో అసువులు బాసిన అమరవీరులకు జోహార్లను అర్పించడం మనందరి బాధ్యత అన్నారు. పార్టీ జిల్లా కమిటీ సభ్యులు జుత్తు వీరాస్వామి మాట్లాడుతూ నక్సల్బరీ, శ్రీకాకుళ, గోదావరిలోయ ప్రతిఘటనా పోరాట అమరవీరులను స్మరిస్తూ నవంబర్ 22న విప్లవ నివాళులను అర్పించడం చారిత్రిక బాధ్యత అని అన్నారు. ఆపరేషన్ కగార్ పేరిట మతోన్మాద ఫాసిస్టు పాలకులు వందలాది వీరులను ఎన్కౌంటర్ పేరుతో హత్య చేశారనీ, వేలాదిమంది ప్రజల్ని హింసించారనీ, పాశవిక పాలకులు తమ కుట్రలతో వల పన్ని 'లొంగు' బాట్లకు తెర తీశారనీ పీడీఎస్యూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎం .వినోద్ కుమార్ అన్నారు. ఈ దుర్మార్గాన్ని , ఈ పాశవిక నిర్బంధాన్ని, ఈ అమానుష హత్యలను వ్యతిరేకిస్తూనే విప్లవ పోరాటం ముందుకు సాగుతూనేవుందని ఆయన స్పష్టం చేశారు. అ భి వృ ద్ధి పేరిట విధ్వంసం సృష్టిస్తున్నారని ప్రజల ఆకాంక్షలను పాలకులు నెరవేర్చడం లేదని ఐఎఫ్టియు జిల్లా నాయకురాలు సవలాపురపు కృష్ణవేణి విమర్శించారు. ఉద్యమాల వనంలో సమస్యలు వెంటాడుతున్నాయని, పచ్చని ఉద్దానంలో గ్రీన్ ఫీల్డ్ కార్గో ఎయిర్పోర్ట్ పేరిట విధ్వంసం సృష్టించే ప్రతిపాదతో మందస, వజ్రపుకొత్తూరు మండలాల్లోని తీర ప్రాంతంలో కూటమి పాలకులు అలజడిని సృష్టిస్తున్నారని పి ఓ డబ్ల్యు జిల్లా నాయకులు పోతనపల్లి కుసుమ, బి. ఈశ్వరమ్మలు అన్నారు. ఈ కార్యక్రమంలో పి వై ఎల్ జిల్లా నాయకులు సార జగన్ , ఐఎఫ్టియు నాయకులు బర్ల గోపి , పలు ప్రజా సంఘాల నాయకులు రాపాక మాధవరావు, జానకమ్మ , స్వర్ర రామారావు , బంగ్లా , వంకల పాపయ్య , కర్రి అప్పారావు, కామేశ్వరరావు, పున్నయ్య , లక్ష్మయ్య, బారికయ్య , తాతారావు తదితరులు పాల్గొన్నారు.

# అక్రమ కేసులపై యువత నిరసన

### -నరసన్నపేట, జలుమూరులో వైసీపీ విద్యార్థి విభాగంలో కొవ్వొత్తుల ర్యాలీ




**నరసన్నపేట, నవంబరు 16(వార్త):** నరసన్నపేట-జలుమూరు ప్రాంతాల్లో యువజన, విద్యార్థి విభాగాల ఆధ్వర్యంలో అక్రమ కేసుల నమోదును వ్యతిరేకిస్తూ శాంతియుత కొవ్వొత్తుల ప్రదర్శనలు నిర్వహించారు. మెడికల్ కాలేజీని ప్రైవేటీకరణ చేయాలన్న ప్రభుత్వ ప్రయత్నాలను వ్యతిరేకిస్తూ నరసన్నపేట పట్టణంలో చేపట్టిన నిరసన ర్యాలీలో పాల్గొన్న యువ నాయకులు, ముఖ్యంగా డాక్టర్ ధర్మాన కృష్ణ చైతన్య సహా పలువురిపై అక్రమ కేసులు నమోదు చేయడాన్ని ఈ సంఘాలు తీవ్రంగా ఖండించాయి.

నరసన్నపేట వైయస్సార్ జంక్షన్‌లో, జలుమూరు మండలం కొమనాపల్లి వైయస్సార్ కూడలిలో వేలాది కొవ్వొత్తులతో నిర్వహించిన ఈ నిరసనలో నాయకులు మాట్లాడుతూ నిరుపేదలకు వైద్య విద్య అందుబాటులో ఉండాలని కోరుతూ శాంతియుతంగా వెలిబుచ్చిన సామాజిక సంక్షేమ భావనను 'అక్రమ కేసులుగా' మలచడం ప్రజాస్వామ్యానికి విరుద్ధమని విమర్శించారు. వైద్య విద్యను ప్రైవేటుపరచడం వల్ల పేద ప్రజల పిల్లలకు కలిగే ఇబ్బందులను బాగా అర్థం చేసుకున్న డాక్టర్ ధర్మాన కృష్ణ చైతన్య వంటి నాయకులపై కుట్రపూరిత కేసులు నమోదు చేయడం అంగీకారయోగ్యం కాదని స్పష్టంచేశారు. అక్రమ కేసులను వెంటనే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేస్తూ, ప్రజల హక్కుల కోసం నడిచే శాంతియుత నిరసనలపై ప్రభుత్వం ఒత్తిడి తలపెట్టకూడదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ యువజన విభాగం అధ్యక్షులు దండి జయప్రకాష్, నరసన్నపేట మండల యువజన విభాగం అధ్యక్షులు బుద్దల రాజశేఖర్, విద్యార్థి విభాగం అధ్యక్షులు పాగోటి రమణ భరద్వాజ్, బీసీ సెల్ అధ్యక్షులు బగ్గు రమణయ్య, మండల పార్టీ నాయకులు తోట భార్గవ్, పోట్నూరు పృధ్విరాజ్, సోషల్ మీడియా స్టేట్ కార్యదర్శి కనపల అరవింద్, కె. రామకుమార్, విద్యార్థి విభాగం స్టేట్ సంయుక్త కార్యదర్శి ముద్దాడ గోవిందరావు తదితరులు పాల్గొన్నారు. జలుమూరు మండలం కొమనాపల్లిలో జరిగిన కొవ్వొత్తుల ర్యాలీలో మండల పార్టీ అధ్యక్షులు కనుసు సీతారాం, మండల యువజన విభాగం అధ్యక్షులు జుత్తు నేతాజీ, సోషల్ మీడియా అధ్యక్షులు కర్రి అయ్యప్ప యాదవ్, అనేక మంది కార్యకర్తలు పాల్గొని నిరసనకు మద్దతు తెలిపారు. ప్రజాస్వామిక హక్కుల పరిరక్షణ కోసం ప్రజా వర్గాలన్నీ ఐక్యంగా నిలబడాల్సిన సమయం ఇదేనని సందేశమిచ్చిన ఈ కొవ్వొత్తుల ప్రదర్శనలు విశేషంగా మారాయి.

## ఆధ్యాత్మిక జ్ఞానం సమాజ చైతన్యానికి దోహదం

**పలాస, నవంబరు 16(వార్త):** ఆధ్యాత్మిక జ్ఞానాన్ని, భక్తి పెంపుదలని, సమాజ చైతన్యాన్ని కలిగించేందుకు దోహదం పడుతుందని పలాస ఎమ్మెల్యే గౌతు శిరీష అన్నారు. మోదుగులపుట్టి గ్రామంలో " శ్రీ రామకృష్ణ పరమహంస -శ్రీ శారదా మాత- వివేకానంద స్వామి సేవాసమితి" ఆధ్వర్యంలో ప్రతి ఏటా జరుగుతున్న భక్తి సమ్మేళన మహోత్సవ కార్యక్రమాన్ని ఆదివారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ భక్తి సమ్మేళనం అంటే భక్తుల ఆత్మీయ సమావేశం, ఒకటిగా భక్తి భావాలను, ప్రార్థనలు, కీర్తనలు, పూజలు, ఆధ్యాత్మిక చర్చల ద్వారా ఇద్దరికి లేదా ఎక్కువ మంది భక్తులు కలిసే కార్యక్రమం అన్నారు. ఇది భక్తి భావనలను బలపరచడం, దైవసేవ, సాంప్రదాయాలను ప్రచారం చేయడం, సమాజంలో ఆధ్యాత్మిక చైతన్యాన్ని మొక్కుబడి చేయడానికి నిర్వహించబడుతుందని వెల్లడించారు. భక్తి సమ్మేళనం వల్ల భక్తుల మధ్య ఐక్యత, స్నేహం, మనోనిబ్బరం పెరుగుతాయని, ఇది సాంప్రదాయాలకు సంబంధించిన గీత, శ్లోకాల పటనా, ఉపన్యాసాలు, భక్తి సంగీతం, దైవ సేవ కార్యక్రమాలుగా ఉంటాయని, ఇలా భక్తులు ఒకరితో ఒకరు అనుభూతుల్ని పంచుకుంటూ ఆధ్యాత్మిక అనుభవాలను పెంచుకుంటారు అన్నారు. ఆధ్యాత్మిక జ్ఞానాన్ని, భక్తి పెంపుదలని, మరియు సమాజ చైతన్యాన్ని కలిగించే విధంగా ఉంటాయని చెప్పారు. కార్యక్రమములో మాజీ మంత్రి గౌతు శ్యాం సుందర్ శివాజీ, విజయమ్మ, ముఖ్య నాయకులు పలాస పిఎసిఎస్ అధ్యక్షులు వంకల కూర్మారావ్, కౌన్సిలర్ జి సూర్యనారాయణ, మండల టిడిపి పార్టీ నాయకులు దువ్వాడ సంతోష్ కుమార్, పాల్గొనరావు, కార్యకర్తలు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.



## బీజేపీ పొందూరు మండల అధ్యక్షుడిగా వెంకటప్పలనాయుడు





**శ్రీకాకుళం, నవంబరు 16(వార్త):** పొందూరులోని సిస్టమ్ కాలేజీ లో బీజేపీ మండల విస్తృత స్థాయి సమావేశం ఘనంగా జరిగింది. పొందూరు మండల నూతన అధ్యక్షులుగా బురిడి కంచరం గ్రామానికి చెందిన పార్టీ సీనియర్ నాయకులు గొర్లె వెంకట అప్పల నాయుడు ఎన్నిక అయ్యారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా బీజేపీ జిల్లా అధ్యక్షుడు సిరిపురపు తజేశ్వరరావు హాజరు అయ్యారు. ఈ సందర్భం గా ప్రజలతో నిత్యం మమేకం అవుతూ , సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని పార్టీ అధ్యక్షుడు తేజేశ్వర రావు కోరారు. బీజేపీ సిద్ధాంత పరమైన భావజాలం కలిగిన రాజకీయ పార్టీ అని ఆయన అన్నారు. కార్యకర్తల కృషి తో మోదీ నాయకత్వం లో ఇండియా మొత్తం కషాయమయం అయిందని ఆయన అన్నారు. భారత్ విశ్వ గురువుగా ఎదగాలంటే మోదీ నాయకత్వానికి మనం మరింత బాసటగా ఉండాలన్నారు. పొందూరు మండలం అధ్యక్షుడు గా ఎన్నిక కావడం ఒక బాధ్యతగా తీసుకొని ముందుకు వెళతానన్నారు కొత్త అధ్యక్షుడు గొర్లె వెంకట అప్పల నాయుడు. మండల అధ్యక్షుని తో పాటు నూతన మండల కమిటీ ప్రమాణ స్వీకారం చేశారు. కార్యక్రమం లో శ్రీకాకుళం జిల్లా అధ్యక్షులు సిరిపురపు తేజేశ్వరరావు. ఓబీసీ మోర్చా రాష్ట్ర కో కన్వీనర్ , ఎన్నికల ఇంచార్జి సురేష్ బాబు సింగ్ , ఓబిసి మోర్చ జిల్లా కార్యదర్శి శ్రీనివాసరావు . పూర్వ పొందూరు మండల అధ్యక్షుడు లోలుగు సింహాచలం తదితరులు పాల్గొన్నారు.

## ఆదిత్య ఆలయాభివృద్ధికి లక్ష విరాళం

**అరసవల్లి, నవంబరు 15 (వార్త):** ఆరోగ్య ప్రదాత సూర్యనారాయణ స్వామి వారి ఆలయ అభివృద్ధికిగాను ఆదివారం శ్రీకాకుళం వాస్తవ్యులు ఆవల వెంకట సత్యనారాయణ,సునీత దంపతులు రూ.1,00,000లు ఆన్లైన్ ద్వారా చెల్లించారు. తొలుత వారు స్వామి వారిని దర్శించుకున్నారు. ఆలయ అర్చకులు వేదమంత్రాలతో వారిని ఆశీర్వదించి స్వామి వారి ప్రసాదం, చిత్రపటం అందజేశారు. ఈకార్యక్రమంలో ఆలయ కార్యనిర్వాహణాధికారి ప్రసాద్, సిబ్బంది పాల్గొన్నారు. స్వామి వారిని ఆదివారం టికెట్లు రూపేనా రూ.7,69,800, పూజలు విరాళాల రూపంలో రూ.79,040, ప్రసాదాల రూపంలో రూ.2,61,480 ఆదాయం వచ్చిందని ఈవో తెలిపారు. ఆదివారం ఆలయానికి పెద్ద ఎత్తున భక్తులు బారులుదీరారు. క్యూలైన్లు కిటకిటలాడాయి. మధ్యాహ్నం అన్న ప్రసాద కేంద్రం రద్దీగా మారింది.



Printed and published and Owner by Chowdari Pramod Kumar , printed at Chowdari Printers, Near RTC complex, Arts colleage wall beside, Hodco colony,srikakulam-532001, AP.
Published at Near RTC complex, Arts colleage wall beside, Hodco colony, Srikakulam-532001. Editor: Chowdari Pramod Kumar, E-mail:jatheeyavaartha@gmail.com.cell. 9963063761, 9160000247, RNI/APTEL:2023/87546